ప్రజల మాట ప్రగతి బాట

# సిద్దిపేట నియోజకవర్గం




నారాయణరావుపేటలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత



నారాయణరావుపేటలో ప్రచారంలో పాల్గొన్న గ్రామస్తులు

## మీరే మా బలం, మా బలగం

- మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత
- నారాయణరావుపేటలో ప్రచారం



సిద్దిపేట టౌన్ : 42వ వార్డులో బీఆర్ఎస్ నేతల ఇంటింటి ప్రచారం

నారాయణరావుపేట, నవంబర్ 27 : మనమంతా ఒకే కుటుంబమని.. మీరే మా బలం.. మా బలగం అని మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత అన్నారు. సోమవారం నారాయణరావుపేట మండల కేంద్రంతో పాటు గుర్రాలగొంది, జక్కాపూర్, మాటిండ్ల, మల్యాల, గోపులాపూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరీశ్‌రావు సిద్దిపేట ప్రజల ప్రేమను ఎప్పుడూ చెబుతుంటాడని.. నేడు ప్రత్యక్షంగా చూసి ఆనందపడుతునన్నారు. మా కంటే ఎక్కువ సిద్దిపేట ప్రజల పైనే హరీశ్‌రావుకు ధ్యాస అన్నారు. ఏ కొత్త ఆలోచన కానీ.. కొత్తపని తెలిసినా మా సిద్దిపేటకు చేసుకోవాలని ఆలోచించే నాయకుడు హరీశ్‌రావు అన్నారు. మీ ఆదరణ, ఆప్యాయత, ప్రేమను మా హృదయాల్లో పెట్టుకుంటామన్నారు. సిద్దిపేట అభివృద్ధి దేశానికే ఆదర్శమన్నారు. ఇదే అభిమానం, ప్రేమతో మరోసారి లక్షా యాభై వేల మెజార్టీ ఇవ్వాలన్నారు. శ్రీనితతో మహిళలు సెల్ఫీలు దిగారు. మాటిండ్ల, మల్యాల, గోపులాపూర్‌లో మంగళహారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లయ్య, వైస్ ఎంపీపీ సంతోష్‌కుమార్, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### 'తన్నీరు'పై అభిమానం

సిద్దిపేట రూరల్, నవంబర్ 27 : మండలంలోని మాచాపూర్ గ్రామానికి చెందిన కంచం చంద్రం అనే కూరగాయల వ్యాపారి మంత్రి తన్నీరు హరీశ్‌రావుపై అభిమానంతో సొంత ఖర్చులతో వివిధ గ్రామాల్లో తిరుగుతూ ప్రచారం చేస్తున్నాడు. రోజూ కూరగాయలు విక్రయిస్తూ హరీశ్‌రావును మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాడు.




సిద్దిపేట రూరల్ : ప్రచారం చేస్తున్న చంద్రం

### హరీశ్‌రావును లక్షన్నర మెజార్టీతో గెలిపించండి

సిద్దిపేట రూరల్, నవంబర్ 27 : హరీశ్‌రావుకు లక్షన్నర మెజార్టీ లక్ష్యంగా మండలంలో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం బచ్చాయిపల్లిలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



సిద్దిపేట రూరల్ : బచ్చాయిపల్లిలో ప్రచార చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సిద్దిపేట రూరల్ : బచ్చాయిపల్లిలో ఓటు ఎలా వేయాలో సూచిస్తున్న నాయకులు

## 5వ వార్డులో మంత్రి సతీమణి ప్రచారం

-భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి



సిద్దిపేట 5వ వార్డులో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత

సిద్దిపేట, నవంబర్ 27 : సిద్దిపేట ప్రజలే తమ కుటుంబ సభ్యులని.. సిద్దిపేట ప్రజల కష్టసుఖాల్లో నిత్యం తోడుండే నాయకుడు మంత్రి హరీశ్‌రావు అని హరీశ్‌రావు సతీమణి శ్రీనిత అన్నారు. పట్టణంలోని 5వ వార్డులో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మచ్చ విజితావేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు వినోద్, కొండం కవిత, దిప్తీనాగరాజుతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి హరీశ్‌రావును గెలిపించాలన్నారు. 5వ వార్డు ప్రజలు మంత్రికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## నృసింహుడిని దర్శించుకున్న మంత్రి సతీమణి

సిద్దిపేట రూరల్, నవంబర్ 27: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని పుల్లూరు స్వయంభూ లక్ష్మీనరసింహ స్వామిని సోమవారం హరీశ్‌రావు సతీమణి శ్రీనిత దర్శించుకున్నారు. దేవస్థాన కమిటీ చైర్మన్ రంగాచార్యులు అమ్మవారి వస్త్రాలు అందజేశారు. ఆమె వెంట ఎంపీటీసీ లత, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.



మంత్రి సతీమణి శ్రీనితకు అమ్మవారి వస్త్రాలు అందజేస్తున్న చైర్మన్ రంగాచార్యులు

## బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ప్రచారం



సిద్దన్నపేటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

నంగునూరు, నవంబర్ 27 : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోవిందారం రవి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాల్లో విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు భూక్యా భిక్షపతి నాయక్, అనిల్‌కుమార్ యాదవ్, అప్పాల శేఖర్, యాకూబ్‌రెడ్డి, పెంబర్ల రమేశ్ పాల్గొన్నారు.

**IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE AT SIDDIPET**
O.S.NO. 1058 OF 2022
Between:
Thumma Ravinder ...Plaintiff
AND
Sangu Venugopal & another ...Defendants
To,
1.Sangu Venugopal Son of Siddaiah, Age 53 Years, Occ: Business, Resident of H.No. 12-164, N.G.O's Colony, Prashanthnagar, Siddipet Town and District.
2. Daripally Srinivas Son of Durgaiah, Aged about 37 years, Occ: Business, Resident of H.No. 1-08, Gangapur Villae of Chinna Kodur Mandal, Siddipet District.
Take notice that the plaintiff has filed the above Suit for recovery of amount of Rs. **1,24,000/-** and the same is posted to **01-12-2023** for your appearance. Hence you are here by directed to appear before the Honourable Court on **01-12-2023** by 10-30 A.M. either in person or through Advocate. Failing which the matter will be decided as per law.
(BY ORDER OF THE COURT)
**Sd/- K.Sai Narayana,**
**M.Ravi Kumar,** Advocates
Siddipet. Cell: 9848319114

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలి

*ఎన్నికల సాధారణ పరిశీలకులు, పోలీస్ పరిశీలకులు*

సిద్దిపేట అర్బన్, నవంబర్ 27 : శాసనసభ ఎన్నికల్లో నగదు, మద్యం, మజిల్ ప్రభావం చూపకుండా ప్రశాంత వాతావరణంలో ఓటర్లు ఓటు వేసేలా కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు, పోలీస్ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు ఎన్నికల బృందాలకు, పోలీస్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ అధ్యక్షతన చివరి 72 గంటల్లో తీసుకోవాల్సిన చర్యలపై నిఘా బృందాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాలను తప్పకుండా పాటించాలన్నారు. జిల్లాలోని అన్ని మ్యారేజ్ హాల్‌లు, ఫంక్షన్ హాల్‌లు, లాడ్జీలు, కమ్యూనిటీ హాల్‌లపై తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీ శ్వేత, జిల్లా అదనపు కలెక్టర్, దుబ్బాక ఆర్వో గరిమా అగర్వాల్, అడిషనల్ డీసీపీ అందె శ్రీనివాస్, ఇతర జిల్లా అధికారులు, నిఘా బృందాలు పాల్గొన్నారు.

## జిల్లాలో 144 సెక్షన్ అమలు

-సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత

సిద్దిపేట అర్బన్, నవంబర్ 27 : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లా పరిధిలో గ్రామాలు, పట్టణాలు, మండలాలు, పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నేటి నుంచి సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 1వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమాలు పాటించాలన్నారు. ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, పటాకులు కాల్చడం వంటివి నిర్వహించడం నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.

## అభ్యర్థుల వ్యయ వివరాల పరిశీలన

సిద్దిపేట, నవంబర్ 27 : సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలను వ్యయ పరిశీలకుడు వెంకటేశ్‌బాబు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పరిశీలించారు. సోమవారం అభ్యర్థులతో మూడోసారి సమావేశం నిర్వహించారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారి రమేశ్‌బాబు, సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకుడు రాజశేఖరవర్మ, అభ్యర్థులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.